క్లుప్తంగా

గౌడ సంఘం కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట : మండలంలోని జల్లీ గ్రామ గౌడ సంఘం నూతన కార్యవర్గంను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంధం భాస్కర్, ఉపాధ్యక్షుడిగా కొంకాల బాబు, కార్యదర్శిగా అంబాల క్రాంతి కుమార్, సభ్యులుగా అంబాల శ్రీనివాస్, మేరుగు రాజు, దొనికల భాస్కర్, వర్దెల్లి రామకృష్ణ, ఎలకంటి కృష్ణ, అంబాల కుమారస్వామి, పులి వీరస్వామి, సలహా దారులుగా మేరుగు బాబు, అంబాల రవిలను ఎన్నుకున్నారు.

బీజేపీలో చేరిక

రాయపర్తి : మండలంలోని ఏకేతండాలో పలువురు యువకులు బీజేపీలో చేరినట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఏకేతండాలో యువకులకు బీజేపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

పనులు ప్రారంభం

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో సేయింట్‌జాన్స్ చర్చి ప్రహరీ నిర్మాణ పనులను సర్పంచ్ గొర్రె కవిత, ఇ.పాల్, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్చిల రక్షణ కోసం నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాములు, సురేష్, అశోక్‌జార్జి, సంజీవ, ప్రభాకర్, నవీన్ పాల్గొన్నారు.

గణపతి లడ్డూ @ 43,500

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని సర్వాపురం 4వ వార్డు శివఛత్రపతి మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి విగ్రహం వద్ద బుధవారం లడ్డూ వేలం నిర్వహించారు. లడ్డూను కందికొండ రాజు రూ.43,500, కలశం శివరాత్రి నాగరాజు రూ.33,000, వస్త్రాన్ని రాపోలు రవి రూ.11,500కు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మధు, రాజు, వినయ్, ప్రశాంత్, సంజయ్, విజయ్, గణేష్, వెంకటేష్, విజయ్, అరవింద్, రాజేష్, వినయ్, కార్తీక్, వికాస్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి ఎక్స్ రోడ్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను సూరుపల్లి సొసైటీ డైరెక్టర్ నాంపెల్లి శ్రీనివాస్ రూ.8,216 కైవసం చేసుకున్నాడు.

పోటాపోటీగా వేలం..



ఖానాపురం : మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. గణనాథుల వద్ద ఏర్పాటు చేసిన లడ్డూలకు వేలం పాటలు, లక్కీ డ్రాలు నిర్వహించగా భక్తులు పోటీపడ్డారు. లక్కీ, వేలంపాటల్లో ఉత్సాహంగా పాల్గొని ఒకరిని మించి మరొకరు పాడుతూ దక్కించుకోని లడ్డూలను దక్కించుకోని ప్రజలకు పంపిణీ చేశారు.

రోడ్డు నిర్మాణంలో వాగ్వాదం

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ ప్రారంభించారు. ఈ క్రమంలో కంకర పోయకుండా సీసీ రోడ్డు పోయడం పట్ల స్థానికులు సదరు కాంట్రాక్టర్ పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురి మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. కాంట్రాక్టర్ మాట్లాడుతున్న తీరును గ్రామస్తులు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. దీంతో వైరల్‌గా మారింది.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం



రాయపర్తి : మండలంలోని కేశవాపురంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కేంద్రంను బుధవారం ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మూనావత్ నర్సింహానాయక్, సర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ

వర్ధన్నపేట : వర్ధన్నపేటకు చెందిన కుదురుపాక దక్షిణామూర్తి బుధవారం మృతిచెందాడు. కాగా దక్షిణామూర్తి మృతదేహాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అదే విధంగా ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక యాకమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బాధిత కుటుంబాలకు..

రాయపర్తి : మండలంలోని కొత్తూరు గ్రామంలో రైతుబంధు జిల్లా డైరెక్టర్ మందాటి సుదర్శన్‌రెడ్డి తండ్రి సోమిరెడ్డి మృతిచెందగా ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు బుధవారం పరామర్శించారు. అనంతరం గట్టికల్ గ్రామంలో దాసరి రంగయ్య మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. అలాగే సుదర్శన్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: గణపతి విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న కొండేటి, భక్తులు



నల్లబెల్లి: నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



చెన్నారావుపేట: సిద్ధార్థ హైస్కూల్ నుంచి మట్టి విగ్రహాన్ని తరలిస్తూ..

గణనాథుడికి వీడ్కోలు

తొమ్మిదిరోజుల పాటు పూజలందుకున్న గణపయ్యను బుధవారం అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు. భక్తి శ్రద్ధలతో, డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాల నడుమ వినాయకుడికి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయా గ్రామ శివారులోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: వాసవీ కల్యాణ మండపం నుంచి గణనాథుడిని తరలిస్తున్న సంఘం సభ్యులు



నర్సంపేట రూరల్: నిమజ్జనానికి తరలిస్తూ..



ఖానాపురం: గణపతిని ఎత్తుతున్న ఎస్సై, భక్తులు



నర్సంపేట: పూజలో పాల్గొన్న భక్తులు



ఖానాపురం: నిమజ్జనానికి తరలిస్తున్న యువకులు



దుగ్గొండి: గణేష్ శోభాయాత్రలో మహిళలు



సంగెం: తీగరాజుపల్లి పూజలో పాల్గొన్న ఎస్సై



దుగ్గొండి: నాచినపల్లిలో గణేష్ శోభాయాత్ర



నర్సంపేట: శివనగర్‌లో..



నెక్కొండ: 101 రకాల నైవేద్యాలతో మొక్కులు



ఖానాపురం: గణపతి విగ్రహ ఊరేగింపులో..



చెన్నారావుపేట: పాత మగ్దుంపురంలో..

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

సంగెం : అక్టోబర్ 1న హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన గౌడ గర్జన సభ వాల్‌పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్‌లో ఉమ్మడి జిల్లా గౌడ జేఏసీ నాయకులు బొనగాని యాదగిరి, వల్లకొండ వేణుగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు జనరల్ స్థానాల్లో గౌడలకు ఒక సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. గౌడ గర్జనను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. గౌడ సంఘం మండల అధ్యక్షుడు దొమ్మాటి సంపత్‌గౌడ్ నాయకులు చిర్ర రాజు, పులి శ్రీనివాస్, మోహన్, పూజారి గోవర్ధన్, పులి వీరస్వామి, జనగాం రమేష్, కత్తి రమేష్, బొమ్మగాని బుచ్చయ్య పాల్గొన్నారు.



సంగెం: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గౌడ గర్జనను విజయవంతం చేయాలి

నర్సంపేట రూరల్ : గౌడ గర్జనను విజయవంతం చేయాలని జిల్లా గౌడ జేఏసీ నాయకుడు రామగోని సుధాకర్ అన్నారు. నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

సూరిపల్లిలో ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలు

నెక్కొండ : ఈ నెల 29, 30 తేదీలలో మండలంలోని సూరిపల్లి హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్‌ఐ) క్రీడలు నిర్వహించనున్నట్లు ప్రధానోపాధ్యాయుడు భక్తుల పరమేశ్వర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. నెక్కొండ, చెన్నారావుపేట మండలాల జోన్ గేమ్స్ నిర్వహించబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్‌ఐ సెక్రటరీ కోట రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

29, 30 తేదీల్లో ఎంపిక క్రీడలు

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో ఈనెల 29, 30తేదీల్లో 67వ పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నర్సంపేట జోనల్ స్థాయి(నర్సంపేట, నల్లబెల్లి, ఖానాపురం) కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఎంపిక క్రీడలు నిర్వహించనున్నట్లు నర్సంపేట జోనల్ సెక్రటరీ సానబోయిన సారంగపాణి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీలలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల బాలబాలికలు పాల్గొనాలని కోరారు.

పరిహారం చెక్కులు పంపిణీ చేయాలి

నల్లబెల్లి : పంటలు నష్టపోయిన రైతులకు మంజూరైన పరిహారం చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రాజకీయ లబ్ధిపొందేందుకే రైతులకు మంజూరైన చెక్కులు పంపిణీ చేయడంలేదని ఆరోపించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో లక్ష రూపాల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేని బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని కోరారు. సమావేశంలో నాయకులు చార్ల శివారెడ్డి, ఇస్తారి శేఖర్, మాలోత్ మోహన్, బత్తిని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి

రాయపర్తి : ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యవతి కోరారు. బుధవారం మండలంలోని గన్నారం అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల భాస్కర్, అంగన్‌వాడీటీచర్ హైమ, ఆయా ఐలమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీని వినియోగించుకోవాలి

చెన్నారావుపేట : గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ గరిగె సతీష్, డాక్టర్ సరోజన, ఎంపీడీఓ భారతి, హెచ్‌ఎం సరళ తెలిపారు. ఈ మేరకు మండలంలోని తిమ్మరాయిని పహాడ్ సెక్టర్ పరిధిలోని జల్లీ, అమీనాబాద్, కోనాపురం అంగన్‌వాడీ సెంటర్‌లలో బుధవారం పోషణ మాసం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్‌బేబి షో నిర్వహించారు. వయసుకు తగ్గ బరువు ఉన్న పిల్లలకు ప్రశంస పత్రాలు అందించారు. అభియాన్ కోఆర్డినేటర్ శ్రీలత, ఏఎన్‌ఎం ఫ్రాన్సిస్కో, సూపర్‌వైజర్ మంజుల, రాధ, హర్షిత, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, చిన్నారులు ఉన్నారు.



చెన్నారావుపేట: అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అంగన్‌వాడీల వంటావార్పు

వర్ధన్నపేట : వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరంలో బుధవారం వంటా వార్పు చేసి కోలాటాలు ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్స్, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నిర్మల పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఐటీయూ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొని నేటికి 17 రోజులుగా సమ్మె చేస్తున్నా అనేక రకాలుగా దీక్షలు, నిరసనలు తెలుపుతున్నామన్నారు.

పెచ్చులూడుతున్న ప్రభుత్వ బడి

- భయం భయంగా విద్యార్థుల చదువులు

నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని మోడల్ స్కూల్(బొందబడి) శిథిలావస్థకు చేరడంతో స్లాబు పైకప్పు సీలింగ్ నుండి సిమెంట్ పెచ్చులు ఊడి విద్యార్థుల మీద పడడంతో విద్యార్థులు గాయాల పాలయ్యారని ఎస్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు కటారి ఉత్తమ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం బొందబడి స్కూల్‌లో పెచ్చులూడి మీదపడిన విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. మన ఊరు – మనబడి పథకంలో కోట్ల రూపాయలు నీళ్ల పాలయ్యాయని, కమీషన్ల కోసమే ఈ పథకం రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా బోధన, మెరుగైన మౌలిక వసతుల కల్పన కాకుండా కేవలం గోడలకు రంగులు వేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలకు మరమ్మతులు చేయకపోవడంతో నేడు బొందబడి పాఠశాలలో అజయ్, మహేందర్ అనే విద్యార్థులపై స్లాబ్ పైకప్పు పెచ్చులు ఊడి మీదపడడంతో గాయాల పాలయ్యారన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. రాసమల్ల బాలు, భూక్య సురేష్, సంతోష్, సందీప్ పాల్గొన్నారు.



పెచ్చులూడిన స్లాబును చూపుతున్న నాయకులు

ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

నర్సంపేట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేషం అన్నారు. ఈ మేరకు పట్టణంలోని లోకల్ హమాలీ జనార్దన్ కూటు, ఎంజేఆర్ రైస్ మిల్ హమాలీ, గోపికృష్ణ ఇండస్ట్రీస్, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చిందన్నారు. దీని ఫలితంగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులు హరించబడుతున్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం బహుళజాతి కంపెనీలతో కుమ్మక్కై దేశంలోని కార్మికుల శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికి కార్మిక చట్టాల సవరణకు పూనుకుందన్నారు. అక్టోబర్ 31, నవంబర్ 1వ తేదీన వరంగల్‌లో జరిగే ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర మహాసభలకు కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రుద్రారపు ఎల్లన్న, రొట్టె శ్రీనివాస్, మెరుగు జనార్దన్, గద్దం శ్రీనివాస్, బాబన్న, సాంబయ్య, దేవన్న, రవి, సదానందం, శ్రీనివాస్, వెంకన్న, రమేష్, యాకన్న, శంకర్, లక్ష్మి, రాజు, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జనను విజయవంతం చేయాలి

నర్సంపేట: పరకాల పట్టణంలో అక్టోబర్ 1న నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్ సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ కోరారు. ఈ మేరకు పట్టణంలోని డివిజన్ అధ్యక్షుడు గోనెల భిక్షపతి ముదిరాజ్ అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రిజర్వేషన్లు లేకపోవడంతో ముదిరాజ్ యువకులు నష్టపోతున్నారని తెలిపారు. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ గుండాల మదన్‌కుమార్, మెపా రాష్ట్ర కార్యదర్శి బైరబోయిన ఐలేష్, రాష్ట్ర నాయకులు కొత్తగట్టు స్వామి, నీరటి రాజు, మెపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు కలకొండ అభిలాష్, జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి సాంబరాజు, పిట్టల రాజు, మీడియా ఇన్‌చార్జి ముత్యం రాజు, నాయకులు భూసాని స్వామి, సోనబోయిన రవిచంద్ర, దండు ప్రవీణ్, దొంతరబోయిన నగేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పులి దేవేందర్

పోస్టర్ ఆవిష్కరణ

దుగ్గొండి : అక్టోబర్ 1న పరకాల పట్టణంలో నిర్వహించనున్న ముదిరాజ్ సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని ముదిరాజ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ బాధ్యులు బుధవారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెండ్యాల కృష్ణ, కీసరి సాంబరాజు, రాజు, ముత్యం రాజాలు, చొప్పరి శోభన్, దండు నర్సయ్య, పల్లె రమేష్ పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీకి ఘన నివాళి



సంగెం: నివాళులర్పిస్తున్న ఎంపీపీ కళావతి



నల్లబెల్లి: పూలమాల వేస్తున్న వీరభద్రయ్య



దుగ్గొండిలో..

సంగెం : ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కళావతి.. లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుండేటి బాబు, మెట్టుపల్లి మల్లయ్య, రత్‌బాబు, కోడూరి సదయ్య, బిట్ల సత్యనారాయణ, ఇప్పకాయల మనోహర్, రమేష్, విజయ్, లక్ష్మణ్, వెంకన్న, రామకృష్ణ, వేణు, సంపత్, కృష్ణమూర్తి, లక్ష్మినర్సు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయుడు

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ భవిష్యత్ తరాలకు ఆదర్శమని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు బోగ వీరభద్రయ్య కొనియాడారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరభద్రయ్య మాట్లాడుతూ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఉడుత కేదారి, క్యాతం మొగిలి, బొద్దుల నర్సయ్య, వేముల రామ్మూర్తి, కొండ్లే అశోక్, ఉడుత రాజు, క్యాతం శ్రీను, బొద్దుల దశరథం తదితరులు పాల్గొన్నారు.

పూలే గురుకులంలో..

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలో గల మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల విద్యాలయంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొండాలక్ష్మణ్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ కురోజు దేవేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

గ్రామసభలో గందరగోళం

- తమ వారికే ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు
- నివాస స్థలాలు రాలేదని ఆగ్రహం



వర్ధన్నపేట : మండలంలోని చెన్నారం గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో నివాస స్థలాల లబ్ధిదారుల జాబితాను ప్రకటించడంతో అర్హులైన తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అనుచరులకే ఇచ్చారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ విజయసాగర్ చెన్నారం గ్రామంలోని 8.20 ఎకరాల భూమిలో 247 ప్లాట్లు విభజించినట్లు గ్రామసభలో తెలిపారు. ఇందులో 219 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వారికి ప్లాట్లను పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో గ్రామసభలో జాబితాలో అనర్హులైన వారికి ప్లాట్లు ఇచ్చారని కొందరు ఆరోపించారు. దీంతో 219 మంది లబ్ధిదారుల్లో అర్హులు కానట్లు అయితే వారి ప్లాట్లను రద్దు చేస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపుకోవాలని తహసీల్దార్ సూచించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమకు ప్లాట్లు కేటాయించకపోవడంతో సర్పంచ్ పానుగోటి భాస్కర్‌రావుతో వాగ్వివాదానికి దిగారు. గ్రామసభలో ఉద్రిక్తత చోటుచేసుకోవడంతో తహసీల్దార్, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యాలయంలోకి వెళ్లిపోయారు.

లైసెన్స్ పత్రాల పంపిణీ

రాయపర్తి : ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న డ్రైవింగ్ లెర్నింగ్ లైసెన్స్‌లను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు కుక్కల భాస్కర్, చిన్నాల తారశ్రీరాజబాబు, అనిరెడ్డి యాకూబ్‌రెడ్డి కోరారు. బుధవారం మండలకేంద్రంలో నిర్వహిస్తున్న డ్రైవింగ్ లైసెన్స్‌లకు వచ్చిన యువకులకు పత్రాలు అందజేసి మధ్యాహ్న భోజనంను వడ్డించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఇన్‌చార్జ్‌లు అశ్రఫ్‌పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారానికి 'గృహలక్ష్మి'



దుగ్గొండి : నిరుపేదలు తమ సొంతింటి కలను సాకారం చేసుకోవడానికి గృహలక్ష్మి పథకం దోహదపడుతుందని జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముద్దునూరు, రేబల్లె గ్రామాల్లో గృహలక్ష్మి ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మొదటి విడతలో భాగంగా మండలంలో 500 ఇళ్లు మంజూరు కాగా రెండో విడతలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మరో 400 గృహాలు మంజూరు కానున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా మొదటి విడతలో రాని వారికి రెండో విడతలో ప్రాధాన్యత ఇచ్చి మంజూరు చేయిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కొంగర అరుణ–రవి, మేర్గు రాంబాబు పాల్గొన్నారు.